

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



గురువారం, 02 మే 2024




## రూ.25 లక్షల ఆరోగ్య బీమా... కూటమి హామీ

* ద్రైవర్లను ఓనర్లు చేసేలా ప్రత్యేక పథకం
* టాక్సీ, హెవీ లైసెన్స్ కలిగిన వారికి రూ.15 వేలు ఆర్థిక సాయం... ప్రమాద బీమా
* కూటమి ప్రభుత్వంతోనే అన్ని వర్గాల అభ్యున్నతి
* చెత్త పన్ను రద్దు... చెత్త పన్ను తెచ్చిన వైసీపీని చెత్తలో పడేద్దాము
* మూడు భూకబ్జాలు.. ఆరు భూ పంచాయితీలే వైసీపీ విధానం
* కళకళలాడే ఉత్తరాంధ్రను వైసీపీ గద్దలు కబళించాయి
* భూ దాహం తీరక కొత్తగా జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాడు
* 75 శాతం ఉద్యోగాలు అంటూ జగన్ పరిశ్రమలు రాకుండా చేశాడు
* వైసీపీ పాలనలో 23 లక్షల మంది యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడ్డారు
* యువశక్తిని జగన్ నిర్వీర్యం చేశాడు
* ఘాజీని విశాఖ సముద్రంలో తొక్కేసినట్లే వైసీపీని తొక్కేయాలి
* పెందుర్తి వారాహి విజయభేరి సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'జనవాణిలో భాగంగా రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ఏ వ్యక్తిని కలిసినా వైసీపీ నాయకులు చేసిన కబ్జాలు, ఆక్రమణల గురించి కథలు కథలుగా వారి వేదనను కన్నీటితో చెప్పారు. అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు ప్రతి చోటా వైసీపీ నాయకుల భూ దందాలు, బెదిరింపులకు అంతే లేదు. పచ్చగా కళకళలాడే ఉత్తరాంధ్రను వైసీపీ కీలక నేతలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి వంటి నేతలు తమ గుప్పెట్లో పెట్టుకున్నార'ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మూడు భూ కబ్జాలు, ఆరు భూ పంచాయితీల అన్న రీతిన సాగిందని చెప్పారు. ఇప్పుడు వీరి భూదాహం తీరక కొత్తగా జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు తీసుకువచ్చి ప్రజల ఆస్తుల మీద కూడా పడ్డారని తెలిపారు. మరోసారి వైసీపీ వస్తే ప్రజలకు సొంత ఆస్తులు అనేవి ఉండకుండా చేస్తారని చెప్పారు. బుధవారం సాయంత్రం పెందుర్తి జంక్షన్లో జరిగిన వారాహి విజయభేరీ బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు. పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి శ్రీ పంచకర్ల రమేష్ బాబు, అనకాపల్లి లోక్ సభ అభ్యర్థి శ్రీ సి.ఎం.రమేష్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "పేద ప్రజలు కాలుష్యం బారినపడి రకరకాలుగా ఇబ్బందులుపడుతున్న తాడి గ్రామాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. వారి తరలింపునకు మాత్రం ఈ ప్రభుత్వానికి భూమి దొరకదు, స్థలాలు కనబడవు. వైసీపీవాళ్ళు ఆక్రమించుకోవడానికి మాత్రం వేలాది ఎకరాలు కనిపిస్తాయి. కూటమి ప్రభుత్వం రాగానే ఎప్పటి నుంచో వ్యధ అనుభవిస్తున్న తాడి గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించే బాధ్యత మేము తీసుకుంటాం. జగన్ గతంలో అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే తాడి గ్రామాన్ని తరలిస్తామని మాయ మాటలు చెప్పాడు. ఆయనలా కాకుండా తాడి గ్రామ వ్యధ విన్న వ్యక్తిగా వారికి తగు న్యాయం చేసే బాధ్యత వ్యక్తిగతంగా తీసుకుంటాను.

### * 2019లో నేను చెప్పినట్టే జగన్ కొండలు, గుట్టలు దోచేశాడు

జగన్ ఒక్క ఛాన్స్ అని అడిగితే ఇచ్చారు. ఇక చాలు. ఎన్నికల ముందు వైసీపీని గెలిపిస్తే ఈ కొండలు, గుట్టలు అన్నీ ఆక్రమించేస్తారని చెప్పాను. ఇప్పుడు అదే జరుగుతోంది. ప్రజలంతా కళ్లు అప్పగించి చూడడం మినహా ఏమీ చేయలేని పరిస్థితి. కొత్తగా జగన్ తీసుకువస్తున్న ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు వస్తే ఎవరి దగ్గర సొంత ఆస్తులు, ఒరిజినల్ పత్రాలు కూడా ఉండవు. అన్ని ఆస్తులు జగన్ గారి వద్దే ఉంటాయి. నానక్ రామ్ గూడాలో వారి కంపెనీల్లో ఉంటాయి. వీరికి పంచ గ్రామాల సమస్య పరిష్కారం కుదరదు. సింహాద్రి అప్పన్న భూములు ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేస్తారు. ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిలదీయకపోతే మార్పు రాదు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి మనకు మరో 12 రోజులు మాత్రమే సమయం ఉంది. జాగ్రత్తగా ఆలోచించండి. ఇది మన భవిష్యత్తుని నిర్ణయించే అతి కీలకమైన నిర్ణయం అని గుర్తు పెట్టుకుని ఓటు వేయండి. మీకు ఉద్యోగం ఇవ్వని జగన్ కి మీరు ఓటు వేస్తారా? ఫీజు రీఎంబర్స్ మెంటు ఇవ్వని జగన్ కి ఓటు వేస్తారా? ఉపాధి ఇవ్వని జగన్ కి ఓటు వేస్తారా? యువత ఆలోచించుకోండి. ఈ ప్రభుత్వాన్ని మారుద్దాం. జగన్ ని గద్దె దించుదాం. కూటమి ప్రభుత్వాన్ని నిలుపుదాం. బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం.

### * యువత మత్తులో తూగేలా వైసీపీ పాలన

జగన్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకే అన్నారు. పరిశ్రమలు చూస్తే ఉద్యోగాలు ఇవ్వడానికి స్కిల్ లేదు అంటాయి. యువతకు అవసరం అయిన స్కిల్స్ అందించాలి కదా. ఓట్లు వేయించుకుని రూ. 5 వేలకి వాలంటీర్ ఉద్యోగాలు ఇస్తే సరిపోతుందా? రాష్ట్రంలో 23 లక్షల మంది యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడ్డారు. 23 లక్షల మంది శక్తియుక్తులున్న యువతను ఈ ప్రభుత్వం గంజాయిలాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు చేసింది. దేశంలోనే రాష్ట్రం గంజాయిలో నంబర్ వన్ అయ్యింది. విశాఖ పోర్టులో 25 వేల కిలోల హెరాయిన్ దొరికింది. యువతను ఇలాంటి వ్యసనాలకు బానిస చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని సముద్రంలో తొక్కేద్దాం. పాకిస్థాన్ సబ్ మెరైన్ ఘాజీని ముంచినట్టు సముద్రలో తొక్కేద్దాం. ఎమ్మెల్యే అదీప్ రాజ్ యువకుడు, భవిష్యత్తుకు బాగా చేస్తాడు అని ఓటు వేస్తే కరప్షన్ కింగ్ అయ్యాడు. రాష్ట స్థాయిలో జగన్ అరాచకాలు చేస్తుంటే ఇక్కడ అదీప్ రాజ్ దోపిడీలు చేస్తున్నారు. పరవాడలో నిర్మాణం చేపట్టాలంటే డబ్బులు కట్టాలి. అపార్టు మెంటు కొనాలన్నా, లే అవుట్ వేయాలన్నా ఈ ఎమ్మెల్యేకి డబ్బులు కట్టాలి. ప్రజలు ప్రభుత్వానికి టాక్సులు కడుతున్నారు. ఈ ఎమ్మెల్యేకి దేనికి భయపడాలి. ఈ దోపిడీలు ఆగాలంటే కూటమి ప్రభుత్వం రావాలి. అనకాపల్లి పార్లమెంటు నుంచి ఎంపీగా శ్రీ సీఎం రమేష్, పెందుర్తి ఎమ్మెల్యేగా శ్రీ పంచకర్ల రమేష్ బాబులను గెలిపించాలి. నాకు పదవి ఇవ్వకపోయినా మీ గుండెచప్పుడు అయ్యాను. ఓటు అడుగుతున్నావు కావాల్సిన పనులు చేయకపోతే ఎవర్ని అడగాలని మీరు అడగవచ్చు. మీకు నేనున్నాను. నేను పని చేస్తాను ఇద్దరితో పని చేయిస్తాను.

### * దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

పెందుర్తి నియోజకవర్గం వేదికగా దివ్యాంగులకు మాటిస్తున్నారు. జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి మీకు అండగా ఉంటుంది. దివ్యాంగులను అవహేళన చేసే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వంటి కఠిన చట్టాన్ని దివ్యాంగుల కోసం కూడా తీసుకువస్తాం. చాలా సంవత్సరాల నుంచి మీరు కోరుకుంటున్నట్లు.. కూటమి ప్రభుత్వంలో ప్రతి నెలా రూ. 6 వేల పింఛన్ అందిస్తాం. పూర్తి స్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకి రూ. 15 వేల పింఛను, కిడ్నీ, తలసేమియా లాంటి దీర్ఘ కాలిక వ్యాధుల బారినపడిన వారికి రూ. 10 వేలు అందిస్తాం. మేనిఫెస్టోలో ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా కూటమి ప్రభుత్వం తీసుకువస్తోంది. ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చే బాధ్యత మాది. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తాం. ప్రధాన మంత్రి గారి అండతో ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు పథకాన్ని తీసుకువస్తాం. యువత ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతిభా గణాంకాలు చేపడతాం. 2047 నాటికి ఇండియా సూపర్ పవర్ అవుతుంది. అలా కావాలి అంటే యువతలో ఉన్న ప్రతిభా పాటవాలు వెలుగులోకి రావాలి. రవాణా కార్మికులకు డ్రైవర్స్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తాం. డ్రైవర్లను ఓనర్లను చేస్తాం. 4 లక్షలు పైబడిన వాహన కొనుగోలు రుణాలకు 5 శాతం వడ్డీ సబ్సిడీ. టాక్సీ డ్రైవర్లు, హెవీ లైసెన్స్ కలిగిన వారికి ఏటా రూ. 15 వేల ఆర్థిక సాయం. జి.ఒ. 21 రద్దు చేస్తాం. గ్రీన్ టాక్స్ తగ్గిస్తాం. అసంఘటిత రంగానికి బీమా సదుపాయం కల్పిస్తాం. భవన నిర్మాణ బోర్డు ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాం. చెత్త పన్ను రద్దు చేస్తాం. చెత్త పన్ను తెచ్చిన ఈ ప్రభుత్వాన్ని చెత్తలో పడేద్దాం. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి పంచాయితీలకు వచ్చిన నిధుల్ని జగన్ దోచేశాడు. కేంద్రం ఇచ్చే నిధులు నేరుగా పంచాయతీలకు అందేలా చర్యలు తీసుకుంటాం. జగన్ ప్రభుత్వంలో 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యం అయితే ఒక్కరు మాట్లాడరు. విశాఖ జనవాణిలో తల్లిదండ్రులు తమ బిడ్డ కనబడడం లేదని ఫిర్యాదు చేస్తే బలంగా స్పందించాను. వారం రోజులకే ఆ బిడ్డ దొరికింది. బాధ్యత గల వ్యక్తులు సమాజంలో ఉంటే దొంగతనం చేసే వారు కూడా భయపడతారు. రేపటి రోజున అదీప్ రాజ్, జగన్ లాంటి వాళ్లు ఓట్లు అడిగేందుకు వస్తే గెట్ లాస్ట్ అని చెప్పండి. మన ప్రాణాలకు రక్షణ కావాలి అంటే. మన ఆస్తిపాస్తులు గాల్లో దీపాలు కాకుండా ఉండాలి అంటే యువత మార్పు వైపు అడుగులు వేయండి. కూటమి ప్రభుత్వాన్ని స్థాపిద్దాం. భావితరాలకు బలమైన భవిష్యత్తు నిర్మిద్దాం" అన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 02 మే 2024




# ఒక్క ఛాన్స్ అయిపోయింది...జగన్ ను ఇంటికి పంపడమే మిగిలింది



* ఛాన్సు ఇచ్చినందుకు రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టాడు
* జగన్ గ్రాబింగ్ యాక్టు నెపం కేంద్రంపై నెట్టేసే కుట్ర
* కూటమి పాలన మొదలైన 100 రోజుల్లోనే గంజాయి ముఠాలకు ముకుతాడు
* సెజ్ బాధిత రైతులకు తగిన న్యాయం చేస్తాం
* ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం వారాహి విజయభేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: ‘2019 ఎన్నికల్లో జగన్ ప్రతి ప్రాంతం తిరిగి అమ్మా.... ఒక్క ఛాన్స్ ఇవ్వండని కోరాడు. చెల్లెమ్మ నాన్న లేని బిడ్డను.. ఒకసారి అవకాశం ఇవ్వండి అని అడిగాడు. ఆయన చాలా కరెక్టుగానే అడిగాడు. ప్రజలు కరెక్టుగానే అర్థం చేసుకొన్నారు. 2019లో జగన్ అడిగిన ఒక ఛాన్స్ ఇచ్చేశారు. ఎన్నో ముద్దులు పెట్టి, బుగ్గలు నిమిరి అడిగినందుకు ఒక్క ఛాన్స్ ప్రజలు మాట తప్పకుండా ఇచ్చారు. ఇక చాలు... పాపం అని ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్స్ కే అదే ప్రజలకి భవిష్యత్తు లేకుండా చేశాడు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అంధకారం చేశాడ’ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. జగన్ కు ఇచ్చిన ఒక్క ఛాన్సు చాలు. ప్రజలు ఈసారి వారి భవిష్యత్తుకు ఛాన్సు ఇచ్చుకోవాలి... భరోసా ఇచ్చే కూటమికి ఛాన్సు ఇవ్వాలని కోరారు. రాష్ట్రాన్ని మళ్లీ పురోగమన బాటలోకి తీసుకెళ్లే పాలనకు అండగా నిలవాలన్నారు. బుధవారం ఎలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురంలో నిర్వహించిన వారాహి విజయభేరీ సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ “ప్రజలు వారి భవిష్యత్తును వారే నిర్ణయించుకునే ఛాన్సు ఇది. ఒక్కసారి ఛాన్సు అడిగిన పాలకుడు ఎన్ని దాష్టీకాలు చేశాడో మీకు తెలుసు. మరోసారి అదే తప్పు జరగకుండా చూసుకోండి. నాకు ప్రజల కోసం పోరాటం మాత్రమే తెలుసు. నేను సంపూర్ణంగా ప్రజల కోసం పని చేస్తా. మీరు ఎన్నుకున్నవారితో పని చేయించే బాధ్యత తీసుకుంటాను. పోలవరం పునరావాస బాధితులకు ఎంత అండగా నిలబడతానో, సెజ్ లలో భూములు కోల్పోయి నష్టపోయిన రైతులకీ అంతే అండగా నిలబడి న్యాయం చేస్తాను.

* ముసాయిదా ఇస్తే...

ప్రజల ఆస్తులన్నీ కాజేసే కుట్రతో తీసుకొచ్చిన జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు అంశాన్ని ఇప్పుడు వైసీపీ నాయకులు కేంద్రం మీదకు తోసి చేతులు దులుపుకుందామనే కొత్త పన్నాగం పన్నారు. కేంద్రం చట్టం తీసుకొచ్చిందని కొత్త పాట పాడుతున్నారు. కేంద్రం దేశంలోని అన్ని రకాల భిన్నమైన పరిస్థితులు, పరిణామాలు, ఇతర బోలెడు అంశాలను ప్రాతిపదికగా తీసుకొని కొన్ని చట్టాలను ముసాయిదా రూపంలో రాష్ట్రాలకు పంపుతుంది. దాన్ని రాష్ట్రాలు తమకున్న పరిస్థితులకు అనుగుణంగా ముసాయిదాను అమలు చేయాలా వద్దా అనే నిర్ణయం తీసుకోవల్సి ఉంటుంది. వైసీపీ ప్రజల ఆస్తులపై కన్నేసి, మొత్తం దోచుకోవాలనే కోణంలో మరిన్ని అదనపు అంశాలను జోడించి, తమకు అనుకూలంగా ఉండేలా “జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు”ను తీసుకొచ్చింది. వైసీపీ ప్రజల ఆస్తులను కాజేయడానికి చేసిన కుట్ర. ఈ చట్టం ప్రకారం మన భూమి ఎవరైనా కబ్జా చేస్తే కనీసం కేసులు, కోర్టులు కూడా ఉండవు. జగన్ నియమించిన అధికారుల వద్దకు వెళ్లాలి. వారు ఎవరి మాట వింటారో అందరికీ తెలుసు. మన ఆస్తిలో మనం కొన్ని రోజుల పాటు ఉండకపోతే అది అన్యాక్రాంతం అయి, మనకు తెలియకుండానే చేతులు మారిపోతుంది. ఆస్తులకు సంబంధించి ఒరిజినల్ పత్రాలు మన దగ్గర ఉండవు. జిరాక్స్ పత్రాలే ఇస్తారట. ఒరిజినల్స్ ప్రభుత్వమే ఉంచేసుకొంటుంది. అత్యవసరంలో మన ఆస్తులు తాకట్టు పెట్టుకోవడానికి కూడా కుదరదు. ఇలాంటి సవాలక్ష నిబంధనలు ఈ జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టులో ఉన్నాయి. జగన్ కు ఓటేస్తే మన సొంత ఆస్తులన్నీ గాలిలో దీపాలే అవుతాయి.

* ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా... ఆరోగ్య విప్లవం అవుతుంది

ఉమ్మడి మేనిఫెస్టోలో చేర్చిన ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా, దానికి సంబంధించి డిజిటల్ కార్డుల పంపిణీ అనేది దేశంలోనే ఓ ఆరోగ్య విప్లవం అవుతుంది. పేదవాడు తనకు కష్టం వస్తే దర్జాగా కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవచ్చు. తమకు అందుబాటులో ఉండే పెద్ద ఆస్పత్రిలో చికిత్స పొందవచ్చు. దీనికి ప్రతి ఏటా ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుంది. దీంతో పేదలకు పూర్తి స్థాయి ఆరోగ్య భరోసా లభిస్తుంది. దీంతోపాటు మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల సాయం, 10 మందికి ఉపాధినిచ్చే స్టార్టప్, చిన్న పరిశ్రమలకు రూ.10 లక్షల రాయితీ ఇవ్వడం అనేది యువతను ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దుతుంది. అలాగే ఉత్తరాంధ్ర అభివృద్ధి, ఉపాధి కోసం కూటమి కట్టుబడి ఉంది. ఉపాధి జోన్లను ఏర్పాటు చేసి, స్థానికంగా ఉండే ఉద్యోగాలను యువతకు అందేలా చేస్తాం. దేశంలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయలేని విధంగా యువత నైపుణ్య గణాంకాలపై సర్వే చేస్తాం. యువ శక్తి ఆలోచనలు, వారు ఏం కావాలనుకుంటున్నారు.. వారిలో ఉన్న ప్రతిభ ఏమిటి అనే దానిపై సర్వే చేసి, దానికి అనుగుణంగా వారిని ప్రోత్సహిస్తాం. చేయూత అందిస్తాం. కూటమి పాలన యువత కల అయిన మెగా డీఎస్సీతోనే శుభప్రదంగా మొదలు అవుతుంది. ప్రజల కోసం, యువత కోసం ఓ సగటు కూలీలా పని చేస్తాను. వారికి నిరంతరం అందుబాటులో ఉండే పెద్దన్న పాత్రను తీసుకుంటాను. చాలా మంది కోరుకుంటున్నట్లు సీఎం పదవి అనేది కాలం నిర్ణయిస్తుంది. అప్పటివరకు నా డ్యూటీ నేను నిజాయతీగా నిర్వహిస్తాను. ప్రజల కోసం, ప్రజల్లో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా ముందు వరుసలో నిలబడే సేవకుడిని అవుతాను.

* కన్నబాబురాజు కాదు.. కన్నాల బాబు

యువత ఈ వైసీపీ పాలన మీద ఉన్న కోపాన్ని ఎవరిపై చూపించాలో తెలియక వేదన పడుతున్నారు. నా సమావేశాలకు ఎంతో ఉత్సాహంతో వస్తున్న వారి ఊపు చూసి ఒకటే చెబుతున్నా.. యువత అంతా ఈసారి జగన్ కు చెప్పండి.. నిన్ను ఓడించే దాకా తగ్గేదేలే అని.. ఇంటికి పంపే వరకు విశ్రమించేది లేదు అని చెప్పండి. ఓ చిన్న సోషల్ మీడియా పోస్టు పెడితేనే కేసులు పెట్టిన ప్రభుత్వం ఇది. గడగడపకు కార్యక్రమంలో ఓ విద్యార్థి ఎమ్మెల్యే కన్నబాబురాజును ఫీజు రియంబర్సుమెంటు రాలేదని అడిగితే ఆ విద్యార్థిని చావబాదారు. ఈ ఎమ్మెల్యే సింహాచలం ఆలయ భూములను ఇష్టానుసారం ఆక్రమించి భవంతులు కడుతున్నారు. 22 ఏ లోని నిషేధిత భూములపైనా కన్నేశారంటే ఎంతకు తెగించారో అర్థం అవుతుంది. నియోజకవర్గంలో ఎవరు ఇల్లు కట్టుకోవాలన్నా ఈయనకు పర్సంటేజీ ఇవ్వాలని హుకుం జారీ చేశాడు. నేను పదేపదే చెబుతున్నది అదే. ఎంత గొప్ప చట్టాలు, రాజ్యాంగం తీసుకొచ్చినా పాలకుడు ఆలోచన చెడ్డది అయినప్పుడు ఎంత మంచి రాజ్యాంగం అయినా వృథా. వైసీపీ పాలనలో అదే జరుగుతోంది. ప్రకృతి సంపదను ఇష్టానుసారం వైసీపీ నాయకులు కాజేస్తున్నారు. వైసీపీ పాలన మొదలై, వారి గూండాయిజం ఎక్కువ అయినపుడు, అంతా భయంలో ఉన్నపుడు జనసేన ఈ రాష్ట్రం వెన్నెముకలో ధైర్యం నింపింది. పోరాడాలనే స్ఫూర్తిని రాజేసింది. అదే స్ఫూర్తిని పాలనలోనూ చూపిస్తాం. అదే కూటమి బలం అయింది. కూటమి పాలనలో గంజాయి రవాణా చేసిన వారిని, మత్తు పదార్థాలు యువతకు అలవాటు చేసిన వారిని వదిలిపెట్టబోం. పాలన మొదలైన 100 రోజుల్లోపే గంజాయి ముఠాలకి ముకుతాడు వేస్తాం. ఆడబిడ్డలు తలెత్తుకొని తిరిగేలా చట్టాలను కఠినతరం చేస్తాం. నేను సగటు మనిషిలా ఉండిపోవాలని రాజకీయాల్లోకి రాలేదు. సగటు మనిషికి కష్టం వస్తే వారి గొంతు అవడానికి వచ్చాను. వారి కన్నీళ్లకు అండగా నిలబడటానికి వచ్చాను. ఎలమంచిలి నియోజవకర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ సుందరపు విజయ్ కుమార్ గారికి గాజు గ్లాసు గుర్తుపై, అనకాపల్లి ఎంపీ కూటమి అభ్యర్థి శ్రీ సీఎం రమేష్ గారికి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్నాను” అన్నారు.

## జగన్ మూడవ డ్రామా మురిగిపోయింది




శతఘ్ని న్యూస్: కోడి కత్తి డ్రామాతో ఒకసారి, బాబాయ్ గొడ్డలి పోటు డ్రామాతో మరొకసారి సానుభూతి డ్రామాలు ఆడిన జగన్ ముచ్చటగా మూడవ సారి ఆడిన గులకరాయి డ్రామా మురిగిపోయిందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు స్పష్టం చేశారు. జగన్ కు తగిలిన గులక రాయి ఆ ఊరు ఈ ఊరు తిరుగుతూ అనేక మందిని గాయానికి గురి చేస్తోందని, ఈ మధ్య ఎవరి మొహం మీద చూసినా గులక రాయి తగిలిన బ్యాండేజిలే కనిపిస్తున్నాయని అన్నారు. పిఠాపురం నియోజకవర్గం విరవాడ గ్రామం నుండి స్వచ్ఛందంగా వచ్చి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె నాగబాబు గారు సమక్షంలో మంగళవారం జనసేన పార్టీలో చేరిన వారితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. జగన్ కు తగిలిన గాయం కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రక్తం కారిందని వాపోయిన వైసీపీ మంత్రికి అదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమర్ నాథ్ అనే బాలుడు తమ అక్క ప్రాణాలు రక్షించుకునేందుకు ప్రతిఘటిస్తే ఆ బాలుడిని సజీవదహనం చేసినప్పుడు రక్తం కనబడలేదా అని ప్రశ్నించారు. ఆడ పిల్లలపై అఘాయిత్యాలు, మహిళలపై దాడులు, హత్యలు జరిగినప్పుడు ఎవరికీ పట్టని ప్రభుత్వంలో జగన్ కు గాయం జరిగినప్పుడే బాధకు గురి చేయడం బాధాకరమని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అమలు చేయకుండా తమ జేబులో డబ్బు దానం చేసినట్లు ప్రవర్తించిన తీరు బహిర్గతమైందని తెలిపారు. మత్స్యకారులు, చేనేత కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, కుల సంఘాల కార్పొరేషన్ లు ఇలా ప్రతీ ఒక్కరికీ ఏదో ఒక విషయంలో కొర్రి పెట్టి తమకు రావాల్సిన కనీస ఆదాయ మార్గాలను కూడా విధ్వంసం చేసిన ఘనత ఘనకీర్తి మూట కట్టుకున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు తరిమి కొట్టాలా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నియోజకవర్గం శాసన సభ్యులుగా చేపట్ట దలచిన అభివృద్ధిని, మ్యానిఫెస్టోను వివరించారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 02 మే 2024











## పిఠాపురంను శ్రీ పవన్ కళ్యాణ్ అభివృద్ధి చేసి చూపిస్తారు

* మెగా మేనల్లుడు శ్రీ వైష్ణవ్ తేజ్

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని చిన్నప్పటి నుండి దగ్గరగా చూస్తున్నామని ఆయన ఏదైనా చేయాలని అనుకుంటే దానిని సాధించి తీరుతారని, ఇప్పుడు పిఠాపురం నియోజకవర్గంలో పోటీ చేస్తోన్న పవన్ కళ్యాణ్ గారు ఈ నియోజకవర్గాన్ని ప్రపంచ గుర్తింపు లభించే స్థాయిలో అభివృద్ధి చేస్తారని మెగా మేనల్లుడు శ్రీ వైష్ణవ్ తేజ్ స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ గారి గెలుపు కోసం అందరూ సహకరించాలని కోరారు. బుధవారం పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి మండలంలో వైష్ణవ్ తేజ్ నిర్వహించిన రోడ్ షోకు దారి పొడుగునా వీర మహిళలు మంగళ హారతులతో, జన సైనికులు గజమాలలతో స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కొండెవరం నుంచి ప్రారంభమైన రోడ్ షో భారీ జన సమూహంతో, బైక్ ర్యాలీతో కొనసాగింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రోడ్ షో ఆద్యంతం గాజు గ్లాస్ గుర్తు చూపెడుతూ గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీ వైష్ణవ్ తేజ్ మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పవన్ కళ్యాణ్ గారు జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమి కూర్పునకు కీలక పాత్ర పోషించారని వెల్లడించారు. కూటమి గెలుపు ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఏ పదవీ లేకుండానే తన సంపాదనను ప్రజలకు పంచిపెట్టిన పవన్ కళ్యాణ్ గారు ప్రజా ప్రతినిధిగా ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేస్తారో చూడాలని అన్నారు. ప్రముఖ సినీ నటులు శ్రీ సుడిగాలి సుదీర్, శ్రీ గెటప్ శ్రీను, శ్రీ గిరీష్ వర్మ, జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నేతలు, జన సైనికులు, వీర మహిళలు రోడ్ షోలో పాల్గొన్నారు.



## కార్మికులే సౌభాగ్య ప్రదాతలు



శతఘ్ని న్యూస్: “డ్యాములు ఎందుకు కడుతున్నానో..
భూములు ఎందుకు దున్నుతున్నానో నాకే తెలియదు!
నా బ్రతుకొక సున్నా.. అయినా నడుస్తున్నా!
చెట్టుగా ఉంటే ఏడాదికొక్క వసంతమైనా దక్కేది..
మనిషినై అన్ని వసంతాలు కోల్పోయాను!” అంటారు కవి గుంటూరు శేషేంద్ర శర్మ గారు.

కార్మికులను చూసినప్పుడల్లా ఎందుకో నాకు ఈ కవిత గుర్తుకు వస్తుంది. ఈ మే డే రోజున ఈ మాటలు మరోసారి స్ఫురణకు వచ్చాయి అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకునే ఏకైక వేడుక ‘మే డే’. కష్టే ఫలి అంటారు. ఎక్కడ కష్టం ఉంటుందో.. ఎక్కడ స్వేదం చిందుతుందో అక్కడ సౌభాగ్యం విలసిల్లుతుందనేది జగమెరిగిన సత్యం. కార్మికులు, కర్షకులు లేని దేశం ఉండదు. కార్మికులు లేని దేశం మనజాలదు. వారే దేశానికి రథ సారథులు. ఎండనక వాననక, అన్ని కాలాలు, ప్రతికూల పరిస్థితుల్లో సైతం తమ రక్తాన్ని స్వేదంగా మార్చి దేశానికి, ప్రజలకు సంపదను సమకూర్చే కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. శ్రమైక జీవనంలో తరించే ప్రతీ ఒక్కరికీ నమస్కరిస్తున్నాను అని జనసేనాని పేర్కొన్నారు.




## పాలకొండలో
## పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయండి!

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గంలో గురువారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ముందస్తు కార్యక్రమాలు నిర్వహణ దృష్ట్యా జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, జనసేన పరిశీలకులు వంపూరు గంగులయ్య, పాలవలస యశస్వి, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు, ఉమ్మడి జనసేన పార్టీ అభ్యర్థి నిమ్మక. జయకృష్ణ హెలిపాడ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో, జనసేన నేతలు మాట్లాడుతూ... రేపు గురువారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి పాలకొండ పర్యటన ఉంటుందని, రేపు ఆ పర్యటనలో భాగంగా ఎస్ బి ఐ బ్యాంక్ దగ్గర శ్రీకాకుళం రోడ్లో, వారాహి సభలో పాలకొండ నియోజకవర్గ సమస్యలను ప్రజలను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ గారి ప్రసంగం ఉంటుందని అన్నారు. అనంతరం మీడియాతో ఉత్తరాంధ్ర జనసేన పార్టీనిర్వహణ కోకన్వీనర్, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు, మాట్లాడుతూ.. రేపు జరగబోయే వారాహి విజయ యాత్రలో పవన్ కళ్యాణ్ గారి ప్రసంగం ప్రతిష్టాత్మకంగా ఉంటుందని, ఉత్తరాంధ్ర వెనుకబాటు తనంపై ఆయన సుదీర్ఘ అనుభవం దృష్ట్యా, శ్రీకాకుళం పాలకొండ నియోజకవర్గం వెనకబాటు మరియు సమస్యలు, భూ కబ్జాలపై ఆయన మాట్లాడుతారని, ఆయన అన్నారు. అలాగే రేపు జరగబోయే పర్యటనలో జనసేన పార్టీ, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో జనసేన, తెలుగుదేశం, భాజపా నేతలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 02 మే 2024


# అభివృద్ధి... సంక్షేమం... ఉపాధే కూటమి లక్ష్యం




* అణగారిన వర్గాలకు ఆర్థికంగా అండగా నిలబడేలా కూటమి మ్యానిఫెస్టో
* అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గంజాయి మాఫియాపై ఉక్కుపాదం
* అన్నం పెట్టే అన్నదాతలు అప్పుల పాలవుతుంటే ... గంజాయి అమ్ముకునే వైసీపీ నేతలు కోట్లు గడించారు
* కులాన్ని వాడుకొని తోట త్రిమూర్తులు వ్యక్తిగతంగా ఎదిగారు
* కాపు కళ్యాణ మండపం కడతానని తక్కువ ధరకు దేవాలయం భూమి తీసుకొని 20 ఏళ్లు అయినా కట్టలేదు
* రాజకీయ అవసరాల కోసమే తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్ చంద్రబోస్ కలిశారు
* పేదల కడుపుకొట్టి ద్వారంపూడి కుటుంబం వేల కోట్లు దోచుకుంది
* మండపేట వారాహి విజయభేరి యాత్ర బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ 'జనసేన-తెలుగుదేశం-భారతీయ జనతా పార్టీల ఉమ్మడి మ్యానిఫెస్టో' ప్రజల ముందుకు తీసుకొచ్చాం. అణగారిన వర్గాలకు ఆర్థికంగా అండగా నిలుస్తూనే.. రాష్ట్ర భవిష్యత్తుకు మేలు చేసేలా, యువతకు ఉపాధి కల్పించేలా మ్యానిఫెస్టోను రూపొందించామని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు మెగా డీఎస్సీ ప్రకటిస్తామని, వంద రోజుల్లో గంజాయిని ఉక్కు పాదంతో తొక్కేస్తామని, కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తుందని హామీ ఇచ్చారు. నిర్వీర్యమైన ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేసి, శాంతి భద్రతలను గాడిలోపెడతామని చెప్పారు. వైసీపీ అవినీతి కోటలు బద్దలు కొట్టి, ప్రజలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలన్నదే కూటమి లక్ష్యమని అన్నారు. బుధవారం మండపేటలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. "అన్నం పెట్టే రైతు లేకపోయినా.. ఒళ్ళు వంచి కష్టపడి పని చేసే శ్రామికుడు లేకపోయినా మనం లేము. మే డే సందర్భంగా వారందరికీ నా తరపున శుభాకాంక్షలు. మీరు పడుతున్న కష్టాలు, బాధలే నన్ను రెండుసార్లు మండపేటకు రప్పించాయి. వరుస తుపాన్ల వల్ల పంట నష్టపోయి వేలాది మంది రైతులు కన్నీరు పెట్టుకున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 50 మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆత్మహత్యలకు పాల్పడ్డ 50 మంది కౌలు రైతు కుటుంబాలను జనసేన పార్టీ తరపున ఆర్థికంగా ఆదుకున్నాం. కూటమి ప్రభుత్వంలో కార్మికులు, కర్షకులను గుండెల్లో పెట్టుకుంటాం.

*** రాజకీయ అవసరాల కోసం కలిశారు**

కులాలను వాడుకొని జగన్ ఎదుగుతున్నాడు. తన స్వార్థం కోసం మనలో మనకి చిచ్చు పెడుతున్నాడు. కోనసీమ అల్లర్లలో అమాయకులైన యువత కేసులు ఎదుర్కొంటోంది. ఆ అల్లర్లకు మూలకారకుడైన వ్యక్తి ఇప్పుడు మంత్రి విశ్వరూప్ వెనకాల తిరుగుతున్నాడు. మనం కులాలను దాటి ఆలోచించకపోతే రాష్ట్రం సర్వనాశనం అవుతుంది. ఈ ప్రాంతంలో తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్ చంద్రబోస్ కు పడదు. కానీ రాజకీయ అవసరాల కోసం వారిద్దరు కలిసిపోయారు. వారి కలయిక యానం-రావులపాలెం ఏటిగట్టు రోడ్డును పటిష్టం చేయలేకపోయింది. ప్రజా సమస్యలను తీర్చలేకపోయింది. తోట త్రిమూర్తులు మండపేట నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన ఓటు అడగడానికి వస్తే ఒకటే ప్రశ్నించండి. కాపు కళ్యాణ మండపం కడతామని ద్రాక్షారామం దేవస్థానం నుంచి వేలం పాట లేకుండా భూమిని తక్కువ ధరకు తీసుకున్నారు. రెండు దశాబ్దాలు అయినా కళ్యాణ మండపం ఎందుకు కట్టలేదని నిలదీయండి. వాళ్లు వ్యక్తిగతంగా ఎదగడానికి కులాన్ని ఎలా వాడుకుంటారో ఇదొక ఉదాహరణ మాత్రమే. పాత తరం వాళ్లలా ఇప్పుడు ఉన్న తరం కూడా వాళ్లు చెప్పిన కల్లబొల్లి మాటలకు మోసపోతే రాష్ట్రం సర్వనాశనం అవుతుంది.

*** వేల కోట్లు దోచుకున్న కుటుంబం అది**

వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. పోలీస్, రెవెన్యూ, జల వనరుల శాఖ ఇలా అన్ని వ్యవస్థలను సర్వ నాశనం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముందుగా వ్యవస్థలను బలోపేతం చేస్తాం. ఒక్క ద్వారంపూడి ఇంట్లోనే మూడు పదవులు ఉన్నాయి. జగన్ ఆధ్వర్యంలో వీళ్లంతా అన్ని వర్గాల పొట్ట కొట్టి వందల కోట్లు దోచుకున్నారు. మండపేట పబ్లిక్ పాఠశాలలో సమస్య వస్తే తోట త్రిమూర్తులు అనుచరులు 100 మంది వచ్చి పాఠశాల మూసేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే పాఠశాల మూసే సాహసం చేసేవారా..? వైసీపీ నాయకుల రౌడీయిజానికి చరమాంకం పాడాలి అంటే కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించాలి. ఈ రోజు రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. అన్నం పెట్టే అన్నదాత అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతుంటే... గంజాయి అమ్ముకునే వైసీపీ నాయకులు కోట్లకు పడగలెత్తారు. ధాన్యానికి గిట్టుబాటు ధర లేదు కానీ... గంజాయికి ఒకటికి పదింతలు రేట్లు పెంచి అమ్ముతున్నారు. సినిమా టికెట్లు అమ్మడానికి అన్ని వ్యవస్థలను ఉపయోగించిన ప్రభుత్వం... రైతుల కష్టాలు తీర్చడానికి ఏ వ్యవస్థను వినియోగించలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో ఒక్కసారి కూడా రైతులకు మద్దతు ధర ప్రకటించలేదు. వ్యవసాయ సాగులో ఉన్న అన్ని రాయితీలను తీసేసింది. ఎందుకు తీసేశారు అని అడిగితే రైతులను బూతులు తిడుతున్నారు. ఒక్క నివర్ తుపాన్ వల్ల 17 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 2020లో వచ్చిన మరో తుపాన్ వల్ల దాదాపు 37 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఎకరానికి రూ. 25 వేలు చొప్పున నష్టం అని అనుకున్నా ... దాదాపు రూ.9,250 కోట్లు రైతులు నష్టపోయారు. అప్పుల బాధతో రైతు కుటుంబాలు చితికిపోయాయి. ఒకవైపు పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో వరి సాగు పెరుగుతుంటే... అన్నపూర్ణ లాంటి మన గోదావరి జిల్లాల్లో వరి సాగు క్రమ క్రమంగా తగ్గుతోంది. గతంతో పోల్చుకుంటే ఇప్పుడు దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంట సాగు తగ్గింది. మద్దతు ధర లేక, కాలువల్లో పూడికలు తీయక ఇలా రకరకాల కారణాలతో కోనసీమ రైతాంగం క్రాప్ హాలీడే ప్రకటించింది. రైతు కన్నీరు పెట్టని రాజ్యం రావాలంటే వైసీపీకి పొలిటికల్ హాలీడే ప్రకటించడం ఒకటే మార్గం. ప్రతిపక్ష హోదా కూడా వైసీపీకి దక్కకుండా ఘోరంగా ఓడించాలి.

*** ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై అసెంబ్లీలో చర్చ చేశారా?**

జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక దుర్మార్గపు చట్టం. దానిని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే కంటే ... జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అని పిలవాలి. జగన్ కుటుంబంలో వాళ్ల తాతల దగ్గర నుంచి పక్క వాళ్ల ఆస్తిని సొంత ఆస్తిలా భావించి లాక్కుంటారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను బీజేపీ తీసుకొచ్చింది అని వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. యాక్ట్ ను పరిశీలించాలని కేంద్రం ముసాయిదాలను మాత్రమే పంపిస్తుంది. రాష్ట్రం దానిపై అసెంబ్లీలో చర్చ పెట్టి చట్టం మంచిదా..? కాదా..? అనేది నిర్ధారించాలి. అసెంబ్లీలో చంద్రబాబు గారి సతీమణిని తిట్టడం తప్ప ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై ఎప్పుడైనా వైసీపీ చర్చ పెట్టిందా..? భారతదేశపు పాస్ పోర్ట్ మీద ప్రధాని నరేంద్ర మోడీ బొమ్మ ఉండదు. మన రాజముద్ర ఉంటుంది. అలాగే మన పట్టదారు పాస్ పుస్తకాలపై మన రాష్ట్ర రాజముద్ర ఉండాలి కానీ... జగన్ బొమ్మ ఎందుకు..? కూటమి ప్రభుత్వం రాగానే మన పాస్ పుస్తకాలపై రాష్ట్ర రాజముద్రను వేయిస్తాం.




*** అన్యాయాన్ని ఎదిరించడం జనసేన లక్షణం**

ఇద్దరు వ్యక్తుల కలయిక రాష్ట్రానికి ఎంత బలం చేకూర్చిందో మీకు తెలుసు. చంద్రబాబు గారితో నాకు రాజకీయంగా, పాలసీల పరంగా విభేదాలు ఉండొచ్చు. కష్టాల్లో సాటి మనిషి ఉన్నప్పుడు అండగా నిలబడటం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం, అన్యాయాన్ని ఎదిరించడం జనసేన పార్టీ లక్షణం. ఆ లక్షణంతోనే చంద్రబాబు గారికి, తెలుగుదేశం క్యాడర్ కు అండగా నిలబడ్డాం. కూటమి ప్రజా మ్యానిఫెస్టో తీసుకొచ్చింది. ప్రతి వర్గానికి అండగా నిలబడేలా మ్యానిఫెస్టోని రూపొందించాం. అందులో కొన్ని ముఖ్య హామీలు తీసుకుంటే ... 50 ఏళ్లు దాటిన ప్రతి బీసీకి ఒకటో తేదీనే ఇంటి దగ్గర రూ. 4 వేలు ఫించన్ అందిస్తాం. స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000 చొప్పున ఎంతమంది స్కూలుకు వెళితే అంతమందికి అందిస్తాం. ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం చేస్తాం. వ్యవసాయానికి పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ అందిస్తాం. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తాం. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకి నెలకు రూ. 1500 ఇస్తాం. ఆటో డ్రైవర్ల జీవనభృతికి ఇబ్బంది లేకుండా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తాం. మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ ఏర్పాటు చేస్తాం. ఈద్గాలు, ఖబరస్తాన్ లకు స్థలాలు కేటాయిస్తాం. విజయవాడ సమీపంలో హజ్ హౌస్ నిర్మిస్తాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం. రాయలసీమను ఆటోమొబైల్ హబ్ గా మారుస్తాం. పంచాయితీ రాజ్ డిక్లరేషన్ తీసుకువచ్చి స్థానిక సంస్థలకు పూర్తి అధికారాలు ఇస్తాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. నిరుద్యోగులకు రూ. 3 వేల భృతి అందిస్తాం. కూటమి తరపున అమలాపురం ఎంపీ అభ్యర్థిగా శ్రీ గంటి హరీష్ మాధుర్ పోటీ చేస్తున్నారు. మండపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ వేగుళ్ళ జోగేశ్వరరావు, అనపర్తి నియోజకవర్గం నుంచి శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రామచంద్రపురం నియోజకవర్గం నుంచి శ్రీ వాసంశెట్టి సుభాష్, కొత్తపేట నుంచి శ్రీ బండారు సత్యానందరావు పోటీ చేస్తున్నారు. వారిని భారీ మెజార్టీతో గెలిపించాల"ని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో జనసేన మండపేట ఇంచార్జ్ శ్రీ వేగుళ్ళ లీలాకృష్ణ, కొత్తపేట ఇంచార్జ్ శ్రీ బండారు శ్రీనివాస్, రామచంద్రపురం ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్, బీజేపీ నాయకుడు శ్రీ సాయిరాం పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 02 మే 2024






## దుర్గాడ గ్రామంలో జనసేన పార్టీ గ్రామస్థాయి విస్తృతస్థాయి సమావేశం



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజవర్గం: గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామం జనసేన పార్టీ గ్రామస్థాయి విస్తృతస్థాయి సమావేశం జ్యోతుల శ్రీనివాసు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశము నందు ప్రచార కార్యక్రమం, పోలింగ్ విధానం, ఇతర విషయాలపై దుర్గాడ గ్రామానికి చెందిన గొల్లప్రోలు మండల ప్రచారం కమిటి సభ్యులు, దుర్గాడ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు దుర్గాడ ఎన్నికల నిర్వహణ గూర్చి మాట్లాడి తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన దుర్గాడ గ్రామానికి సంబంధించి జ్యోతుల శ్రీనివాసు అధ్యక్షతన గ్రామ జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పని చేయడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. దుర్గాడ గ్రామంలో గల 7 పోలింగ్ బూతులకు కమిటీలు ఏర్పడి సదరు బూతుకమిటీలు జ్యోతుల శ్రీనివాసు ఆధ్వర్యంలో పనిచేసి పిఠాపురం నియోజవర్గం శాసనసభ్యునిగా పోటీ చేస్తున్న జనసేనాని & జనసేనపార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి దుర్గాడ గ్రామ ఓటరులను జాగృతం చేసి గ్లాసుగుర్తు ఓటు వేయించి కొణిదెల పవన్ కళ్యాణ్ కి మేము సైతం అనే విధంగా తగు మెజార్టీని ఇవ్వాలని మండల ప్రచారం కమిటి సభ్యులు, దుర్గాడ గ్రామ జనసేన నాయకులు, జనసైనికులు సభ ముఖంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల ప్రచార కమిటీ సభ్యులు గొల్లపల్లి శివబాబు,ఇంటి వీరబాబు, దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ కందా శ్రీనివాస్, శాఖ సురేష్, ఉమ్మడి బోడకొండ వెలుగుల శ్రీనివాసు{సతీష్}, దడాల రాజుబాబు, దుర్గాడ గ్రామ జనసేన నాయకులు మేడిబోయినసత్యనారాయణ, గుండ్రా నానాజీ, కొమ్మూరి కృష్ణ, అరట్లకట్ల నాగరాజు, నేమాల వీరబ్బాయి, జీలకర్ర కృష్ణ, రావుల తాతారావు, గాది చంద్రరావు, జీలకర్ర కాపు, జ్యోతుల సీతరాంబాబు, ఆకుల అర్జున్, గొల్లపల్లి శ్రీనివాస్, మొగిలి శ్రీను, సఖినాల రాంబాబు, కాకినాడ శివ, కొప్పుల చక్రధర్, జ్యోతుల వాసు, యండపల్లి నరేష్, పోలం త్రిమూర్తులు, కాపారపు వెంకటరమణ,పొన్నగంటి శ్రీను, చేశెట్టి భద్రం, జ్యోతుల గోపి, సాదనాల చంటిరాము, మంతెన గణేష్, కొరకుప్ప కొండబాబు, జ్యోతుల వీరబాబు, కొలా నారాయణరావు, నేమాల కన్నయ్య, ములగపాటి ప్రకాష్, పదపాటి అప్పలస్వామి, విప్పర్తి శ్రీను, శివకొటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.








## దుర్గాడ గ్రామంలో మేడే దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజవర్గం: ప్రపంచ కార్మికదినోత్సవం{మేడే} సందర్భంగా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో గల విజయదుర్గ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు & జిల్లాకార్యదర్శి జ్యోతుల శ్రీనివాసుని ముఖ్యాతిథిగా, విశిష్ట అతిథిగా జనసేనపార్టీ రాష్ట్ర నాయకురాలు డి కె చైతన్యలను ఆహ్వానించారు. దుర్గాడ గ్రామ విజయదుర్గ భవననిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు ముఖ్యాతిథిగా జ్యోతుల శ్రీనివాసు, విశిష్ట అతిథిగా జనసేనపార్టీ రాష్ట్ర నాయకురాలు డి కె చైతన్య ముందుగా ఆటో స్టాండ్ వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం విజయదుర్గ భవననిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన కేకు కట్ చేసిన అనంతరం సభలో విశిష్ట అతిథి జనసేన పార్టీ రాష్ట్ర నాయకురాలు డి కె చైతన్య మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేస్తూ.... కార్మికులకు గల హక్కులను తెలియజేసారు... వారి భవిష్యత్తులో భవన నిర్మాణకార్మికులు తగు భరోసా ఇచ్చారు,ముఖ్యాతిథి జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ఈరోజు మే డే సందర్భంగా దుర్గాడ గ్రామం నందు విజయదుర్గ భవన నిర్మాణ కార్మికులు చేపట్టిన మేడే దినోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు నేను చాలా గర్వపడుతున్నాని, కారణం ఏమిటి అంటే మేడే అనేది కార్మికులుగా పనిచేసే వారికి రోజుకు 08-00 గంటలు మాత్రమే పని వేళలు ఉండాలని, 08-00 గంటలు వినోదం, మిగిలిన 08-00 గంటలు నిద్ర ఉండాలని షికాగోలోని 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారని పోరాటానికి మద్దతుగా 4రోజుల తరవాత హే మార్కెట్‌లో చాలామంది ప్రదర్శన నిర్వహించారని.కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయి ఉద్యమానికి అంజ్యం పోసారు." తరువాత ప్రపంచంలో ఎనిమిది గంటల పని విధానం ప్రవేశపెట్టడం జరిగింది.దీని కారణంగానే నేడు కార్మికులకు ఒక రోజులో 8 గంటల మాత్రమే పనిని చెబుతున్నారు. అదనంగా పని చేస్తే బోణసుగా అదనంగా వేతనం చెల్లిస్తూన్నారని తరువాత కాలంలో 8 గంటల పనితో పాటు ప్రతి కార్మికుడి ప్రాణానికి భరోసా ఇవ్వాలని ఇన్సూరెన్స్, వైద్య సదుపాయం మరియు కార్మికుల పిల్లలకు పాఠశాలల నిర్మాణం తదితర హక్కుల్ని సాధించడం జరిగిందని తెలియజేశారు. కార్మికులు సంఘటితంగా ఉండటం వల్ల వారు హక్కులు పొందుతున్నారు. అదేవిధంగా దుర్గాడ గ్రామంలో విజయదుర్గ భవన నిర్మాణ కార్మికులందరూ కూడా సంఘటితంగా ఉండి ఈ యొక్క భవననిర్మాణ సంఘాన్ని స్థాపించుకోవడం జరిగిందని ఇది చాలా మంచి కార్యక్రమని అదేవిధంగా రేపు రాబోయే రోజుల్లో ప్రభుత్వం వారు స్థలం కేటాయించిన లేదా స్థలం ఎవరైనా దాతలు ఇచ్చినట్లయితే నేను దుర్గాడ గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు ఒక కార్యాలయం నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తరువాత కాలంలో కార్యాలయ స్థానే భవన నిర్మాణం కూడా చేపడతానని మీ అందరికీ స్పష్టమైన హామీనిస్తూన్నాని, భవన నిర్మాణ కార్మికులకు ఏ విధమైన సహాయ, సహకారాలు కావలసిన నాకు సకాలంలో తెలియజేస్తే నేను ముందుండి వారికి తగు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సభ ముఖంగా తెలియజేస్తూన్నాని భవన నిర్మాణ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయదుర్గ భవననిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఆకుల అర్జునరావు, వైస్ ప్రెసిడెంట్ గట్టెం వీరబాబు, సెక్రటరీ శఖినాల ప్రసన్న, జాయింట్ సెక్రటరీ గొల్లపల్లి అయ్యన్న, టెజరర్ తీడ గంగబాబు, కార్యవర్గసభ్యులు వెలుగుల శివబాబు, గుల్లా ఏసురత్నం, సోర్నపూడి వీరబాబు, గుండ్ర త్రిమూర్తులు తదితర విజయదుర్గ భవననిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 02 మే 2024




# ఎన్ డి ఎ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టండి!!




శతఘ్ని న్యూస్: నెల్లూరు సిటీ: జనసేన నాయకులు గునుకుల కిషోర్ బుధవారం నెల్లూరు సిటీ సుబేదారు పేట నందు గల వారి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమాయక కాపులను రెచ్చగొట్టి రిజర్వేషన్ల పేరుతో ఆత్మహత్యలకు ప్రేరేపించడమే కాక ప్రభుత్వాస్తులపై తెగబడి ఎన్నో తప్పులు చేయించి కేసులు పెట్టించిన ఉద్యమ నాయకులు ఏ పార్టీకైతే మద్దతుగా నిలిచారో ఆ పార్టీ తెగేసి వారి గడ్డపైనే రిజర్వేషన్లు కుదరదని చెప్పినప్పుడే వారి అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఈ మధ్యకాలంలో మా కాపు పెద్దలు కర్మకాండలు కూడా చేయాలి లేకపోతే వారి ఆత్మలు ఘోషిస్తాయని చెప్తుంటే అది నేను నమ్మలేదు. ఈ రోజున పవన్ కళ్యాణ్ గారి గురించి మాట్లాడిన నాయకుడిని చూస్తే అది నిజమే అనిపిస్తుంది. జూన్ 4 తర్వాత వారి కర్మకాండలు కూడా పూర్తి చేస్తాము.. మీరు ఏ రోజో వారికి దత్తత వెళ్లారు ఆ సంగతి మాకు ముందే తెలుసు ప్రత్యేకంగా ఇప్పుడు వచ్చే వారు చేయక్కర్లేదు.. విజయ సాయి రెడ్డి గారు ఏదో పార్టీలు ఖాళీ అవుతున్నాయి ఇక పార్టీలో కనపడదు అని ఏదో చిలక జోస్యం చెబుతున్నారు. మీ చిలక జోస్యం భవిష్యత్తును సరిగా గుర్తించలేకుంది. ఎన్నికల ముందా నిండుకుండ లాగా ఉన్న వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లాలో తూట్లు పడ్డాయి.బయట పార్టీ నుంచి మీకు వస్తున్న నాయకులు ఒక గ్లాస్ అంత అయితే బయటకు పోతున్న నీరు చెంబులు చెంబులుగా ఉన్నాయి. కనబడకుండా పోయేది మీ నాయకులు మీ పార్టీని అని మీరు తెలుసుకోండి. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ పాత నాయకులు ఎవరూ సంచరించడం లేదనేది నిజం మీ ఓటమి కూడా తథ్యం.. నెల్లూరు సిటీలో నారాయణ గారి క్యాంపెయిన్ చూస్తుంటే దేవుడు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నట్లు ఉన్నాయి.. అడగందే అమ్మయినా పెట్టదు.. అలాటిది ఓట్లు అడగకుండానే ప్రజలు ఎవరూ వారిని కోరుకుండానే.. సిమెంట్ రోడ్లు, ఎల్ఇడి లైట్స్, అండర్ డ్రైనేజీ సిస్టం, మంచినీటి వసతులు కల్పించిన నారాయణ గారిని ప్రజల వారి ఇంటికి వచ్చే పలకరిస్తుంటే సంతోషంతో ప్రతి ఒక్కరి ఆనందంతో మా నాయకుడు మరలా వచ్చారని ఆనంద పడుతున్నారు. చేసిన తప్పు మరలా తిరిగి చేయమని ఈసారి నారాయణ గారిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలుపుతున్నారు. నెల్లూరు నగరంలో నారాయణ గారి గెలుపు తథ్యం కొరవ మిగిలి ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేసి స్మార్ట్ సిటీగా రూపుదిద్దుతానని.. ఇల్లు లేని పేదవారిని గెలవగానే తర్వాత పిలిచి మరీ ఇస్తానని ధైర్యంగా చెబుతున్న నారాయణ గారికి ప్రజల బ్రహ్మరథం పడుతున్నారు.. 175 కు 175 గెలుస్తామని ప్రగల్భాలు పలుకుతున్న ప్రసన్న ముందు కోవూరులో మీ మీ సంగతి చూసుకోండి.. ఎన్డీఏ కూటమి అభ్యర్థి భారీ విజయంతో గెలవనుంది. కుట్రలు పన్నింది కుతంత్రాలు చేసింది మీరు..పోటీ చేసేది మహిళ అని చూడకుండా మీరు పెట్టిన ప్రెస్మీట్లు మాట్లాడిన దుర్భాషలు ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. ఈ ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్పడం ఖాయం.. నెల్లూరు రూరల్ లో ప్రత్యర్థులు ఎంత డబ్బు కలవారైనా ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరిని పలకరించే శ్రీధర్ అన్న గెలుపు కూడా కాయం.. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ గారిని ఆరాధించే యువత కోసం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ గారి సూచనల తో యువతకు ఏదైతే ఉపాధి అవకాశాలు, మెగా జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటివి యువతకి ఎంతో ఉపయోగపడుతాయి.. ఈ రోజున ఎన్డీఏ ఉమ్మడి మేనిఫెస్టో చూసినట్లయితే సమస్యలతో ఉన్న ప్రజలకు కచ్చితంగా ఊరట లభిస్తుంది. ముఖ్యంగా యువతకు ఏదైతే అవకాశాలు కల్పిస్తున్నారు వాటిని ఉపయోగించుకోవడానికి ఎన్ డి ఎ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టవలసిందిగా కోరుతున్నాము.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గునుకుల కిషోర్, మన్నేపల్లి బక్తవత్సలం, శ్రీను, షాజహాన్, శరవణ, బాలు, వర్షన్, మల్లీ, మధు, వాసు, ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలన నుంచి ఏపీకి విముక్తి కల్పించాలన్నదే కూటమి లక్ష్యం




శతఘ్ని న్యూస్: నెల్లూరు: జగన్ పాలన నుంచి ఏపీకి విముక్తి కల్పించాలన్నదే కూటమి లక్ష్యమని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు. చిట్టమూరు మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో చిల్లమూరు పంచాయతీ, రామాపురం గ్రామంలో బుధవారం ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం కోరుతూ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కి మరోసారి ఓటు వేస్తే ప్రజల ఆస్తులు గాల్లో దీపంగా మారడం ఖాయమని, వైసిపి హయంలో వ్యవసాయం చేసే రైతులు నష్టాల్లో ఉంటే, గంజాయి పండించే వైకాపా నాయకులు లాభాల్లో ఉన్నారన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్ క్యాపిటల్ గా మార్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యధేచ్చగా గంజాయి విక్రయాలతో యువత మత్తుకు బానిసలవుతున్నా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక డ్రగ్స్,గంజాయి మాఫియాను అరికడతామన్నారు. రాష్ట్ర ప్రజల చేతిలో జగన్ కు పరాభవం తప్పదని మే 13 జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావుకు కమలం గుర్తు పై, గూడూరు ఎంఎల్ఏ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కు సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గోను క్రాంతి కుమార్, చెన్నుమాటి అక్బర్ కుమార్, చెన్నపనేని వేణు, కుదురు రాము, కాటేపల్లి వంశి, ఇలియాజ్, ఏంభేటీ ప్రవీణ్, చీమలదిన్నె పెంచలయ్య, మధన్, మునీంద్రా, హరీష్, శ్రీను, దినేష్, శ్రీను, చెంచు, సుబ్రమణ్యం, శ్రీను, విజయ్, భూపయ్య, ముత్తు, సూర్య, వినయ్, ముద్దు కృష్ణ, కళ్యాణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ ఉత్తర నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ప్రచారం



శతఘ్ని న్యూస్: వైజాగ్ ఉత్తర నియోజకవర్గంలో కూటమి ఎంపీ అభ్యర్థి భరత్ నీ, ఎంఎల్ఏ అభ్యర్థి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు కుమార్ రాజునీ గెలిపించాలని కోరుతూ టీడీపీ నేత 14వవార్డ్ అద్యక్షులు వసంతరావు పలువురు బీజేపీ నేతలతో కలిసి ఇంటి, ఇంటి ప్రచారములో పాల్గొన్న సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరు శ్రీనివాసరావు, జానసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు.




## గంగోలు, సగ్గొండ పంచాయితీలలో మద్దిపాటి వెంకటరాజు ఇంటింటి ప్రచారం



శతఘ్ని న్యూస్: గోపాలపురం నియోజకవర్గం: గంగోలు పంచాయితీ, సగ్గొండ పంచాయితీ గ్రామాల్లో ఉమ్మడి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం జరిగింది. ప్రచారంలో బాబు సూపర్ 6 పథకాల గురించి వివరించి చెప్పారు. దానిపై గ్రామ ప్రజల దగ్గర నుంచి మంచి విశ్లేషణ స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో అభ్యర్థి వెంకటరాజుతో జనసేన పార్టీ ఇంచార్జీ దొడ్డిగర్ల సువర్ణరాజు, హుకుంపేట శ్రీమంతుడు హోతా రాజా, బీజేపి కన్వీనర్ వాసు, జనసేన పార్టీ గోపాలపురం మండల అధ్యక్షులు రాజేంద్ర, ఉపాధ్యక్షులు గణపతి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రొంగా సత్యనారాయణ, జనసేన పార్టీ హుకుంపేట గ్రామ అధ్యక్షులు ఫణి, కొవ్వురుపాడు గ్రామ అధ్యక్షులు రాంబాబు, గోపవరం గ్రామ అధ్యక్షులు రాజేష్, భీమోలు గ్రామ అధ్యక్షులు ఉమా మరియు తదితర మూడు పార్టీల నాయకులు, శ్రేణులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 02 మే 2024







## నవరసపురం గ్రామంలో మనకోసం మన నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: వేములదీవి వెస్ట్ మరియు కొత్త నవరసపురం గ్రామంలో మనకోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టిడిపి బిజెపి పార్టీ బలపరిచిన నర్సాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మరియు టిడిపి ఇన్చార్జ్ పోత్తూరి రామరాజు, మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి కొవ్వలి యతి రాజారామ్మోహన్ నాయుడు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, వర్దనపు ప్రసాద్ ఓడుగు ఏసు, అందే దొరబాబు ఉంగరాల నాగరాజు, కొండేటి చిన్నా, నగా శ్రీను, దెవిరెడ్డి రామచంద్రరావ, వడ్డీ ఆదినారాయణ, మైల నాగరాజు, అలిశెట్టి మూలస్వామి, ఉంగరాల శ్రీనివాస్, ఉంగరాల నాగేశ్వరావు, నంద్యాల హనుమంతు, వాతాడి ఉమ మహేశ్వరావు, పులపర్తి రుద్రరావు, కొండేటి శ్రీనివాస్, అడ్డాల శ్రీనివాస్, పులపర్తి అర్జున్ రావు, కొండేటి రామకృష్ణారావు, దేవి రెడ్డి పెద్దబ్బులు, వడ్డీ ముక్తేశ్వరరావు, మేడిశెట్టి కృష్ణ, ఈధా జోన్సి, ఈద దేవానంద, ఈద రశిపండు, దీపాటి నాగేశ్వరరావు, దండే ధన కుమార్, చిందాడ నిరీక్షణ రామ, ఈద జాన్ కెనాడీ, ఈధ రత్నం, ప్రసాద్ బొక్క స్వామి, ఈద జయరాజు, ఈద బెన్స,న్ పోతుల చిన్న, ఈద అజయ్, ఈద అనిల్, ఆదిమూలం వెంకటేశ్వరరావు, అడ్డాల సత్యనారాయణ, అంది నారాయణరావు, ఆదిములం రామకృష్ణ, అడ్డాల బాబి, ఓడుగు శ్రీను, తిరుమణి బాలకృష్ణ మరియు నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## చామకూరిపాలెంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరికలు

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: చామకూరిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు కవురు ఏసు, మల్లుల శ్రీను, మల్లుల ప్రసాద్, మల్లుల బద్రి, మల్లుల చిన్ని, దొంగ వెంకీ, మల్లుల పల్లపరాజు, కోడి కుమారస్వామి, గుబ్బల నాగరాజు, మల్లుల మురళీ మరియు దాదాపుగా 50 మంది చామకూరి రమేష్, గుబ్బల వంశీ, మల్లుల వెంకట్ మరియు గుబ్బల మాద్రాజు ల ఆధ్వర్యంలో, టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.







## 22వ వార్డులో మన కోసం మన నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం 22వ వార్డులో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, మరియు మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు, మరియు కొవ్వలి రామ్మోహన్ నాయుడు, తోట సీతామహాలక్ష్మి. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, గుబ్బల నాగరాజు, లక్కు శ్రీమన్నారాయణ, పోలిశెట్టి నళిని, చిన్నమిల్లి మమ్ము, కొప్పినీడి బాబ్జి, తోట అరుణ, కొప్పినీడి బాబాజీ, భారతి సురేష్ (కౌన్సిలర్), కొప్పినీడి రాంబాబు, కొప్పినీడి స్వామి నాయుడు, కొప్పినీడి సాయి, కొప్పినీడి వెంకట నరసయ్య, దూడే సత్యనారాయణ, మేళం రాఘవేంద్రరావు, మేళం భాస్కర్ రావు, చిట్టూరి పద్మజ, బిల్లు రాము, బిల్లు బాలాజీ, బిల్లు సురేష్, మద్దాల రాంబాబు, మంచేం సురేంద్ర, మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరికలు

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: కేపీ పాలెం నార్త్ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు శీలబోయిన పెద్దిరాజు మరియు వారి అనుచరులు శీలబోయిన శ్రీనివాస్, శీలబోయిన రమేష్, శీలబోయిన రామారావు, మామిడిశెట్టి రాజేష్, శీలబోయిన ఉదయ్ కిరణ్, దొంగ శివ, దొంగ సూర్య తేజ, దొంగ సుధీర్ కుమార్, గుబ్బల మురళీ, దొంగ పోతురాజు మరియు దాదాపుగా 50 మంది కందులపాటి రాంబాబు మరియు కంచర్ల ఫణి ఆధ్వర్యంలో, టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 02 మే 2024





## మే డే సందర్భంగా కార్మికులను సన్మానించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి: అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్ద జి హెచ్ ఎం సీ కార్మికులకు శాలువా వేసి సన్మానించి అనంతరము అల్పాహారము అందించినారు. హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక.. శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే కార్మిక సోదర సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రజల శ్రమను రోజులకొద్దీ దోచుకున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయని. ఈ చాకిరి మేము చేయలేమని పనిముట్లు క్రింద పడేసి 8 గంటల పని దినం కోసం పోరాటాలు చేశారని, చివరకు ప్రాణాలు సైతం త్రుణప్రాయంగా త్యాజించడం కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనమని. 1923లో మొదటిసారిగా భారత దేశంలో మేడే పాటించడం జరిగినదని, దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించే కార్మికులే ఈ దేశానికి పట్టుకొమ్ములని, తమ కష్టముతో సమాజ సంపదను పెంచేది కార్మికులేనని, శ్రామికులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొల్లా శంకర్, డివిజన్ ప్రెసిడెంట్ కలిగినడి ప్రసాద్, అంజి, పులగం సుబ్బు, సత్య సాయి, గుణశేఖర్, నవీన్, మోటిపల్లి శివ, మారుతి, చిన్నందేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

## అనంత సాగరం మండలంలో జనసేన జోరు

శతఘ్ని న్యూస్: ఆత్మకూరు: అనంత సాగరం మండలంలోని కామిరెడ్డి పాడు గ్రామంకి ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి జనసేన నాయకుల పిలుపు నలిశెట్టి శ్రీధర్ మేరకు విచ్చేశారు. వారిని పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కె ఎస్ భరత్, మండల అధ్యక్షులు రవి ఉదయగిరి బీసీ సెల్ మండల అధ్యక్షులు బాల చంద్ర యాదవ్ స్వాగతం పలికారు. అనంతరము బైక్ ర్యాలీ నిర్వహించి, చెన్న కేశవ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. బీసీ సెల్ అధ్యక్షులు బాల చంద్ర యాదవ్ కుటుంబం హారతి ఇచ్చి శ్రీధర్, కె ఎస్ భరత్, రవి ఉదయగిరిలకు సన్మానం చేశారు. బాల చంద్ర యాదవ్ మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు కానగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కామిరేడ్డి పాడు గ్రామం మరియు మంగుపల్లి గ్రామాల నుండి 40 మంది యువకులు జనసేన పార్టీలో చేరడం జరిగింది. స్థానిక టిడిపి నాయకులు జన్నిబోయిన వీర మల్లేశ్వర రావ్ యాదవ్, కత్తి నరసింహులుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ యువత వేణు గుడిపాటి, జనసేన నాయకులు జేపీ రాయల్, వంశీ సురేంద్ర, శివ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపల్లెలో ఎన్డీఏ కూటమి ప్రచారం



శతఘ్ని న్యూస్: రాజంపేట: జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు సూచన మేరకు బుధవారం ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె లో జనసేన, బిజెపి, టిడిపి కూటమి ప్రచారంలో నాయకులు ఓటర్లకు మేనిఫెస్టో ను వివరించారు. రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిని మరియు సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఇప్పుడు ఉన్న ఈ రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చిన నాయకులు. ఈ కార్యక్రమంలో సుగవాసి సుధాకర్, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాడపూరి హేమలత, లక్ష్మి నరసయ్య, సర్పంచ్ నరసయ్య, డాక్టర్ అరిగె రామ్ ప్రసాద్ ఆకుల చలపతి, తోట శివశంకర్, సమ్మెట ఉమామహేష్, రాచయ్య, సాయిరాజు, తిప్పాయపల్లె ప్రశాంత్, రాచూరి మురళి, పులి నరసింహులు, జాకేటి రమణ, వేణు, ప్యారు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## పత్సమట్ల ధర్మరాజుని మర్యాదపూర్వకంగా కలిసిన యల్లటూరు శ్రీనివాసరాజు



శతఘ్ని న్యూస్: ఉంగుటూరు నియోజకవర్గం: జనసేన పార్టీ అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజుని వారి కార్యాలయములో వారి కార్యాలయములో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి బలమైన నాయకులు పత్సమట్ల ధర్మరాజు గారిని గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను ఉద్దేశించి తెలిపారు. వారితో పాటు రవిరాజు, వినోద్ కుమార్ వర్మ, చమర్తి మహేష్ రాజు, అంజి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

శతఘ్ని న్యూస్: ఏలూరు: హమాలీ వర్తక సంఘం యూనియన్ ప్రెసిడెంట్, ఏలూరు జనసేన ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో 138వ అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం (మే డే) వేడుకలను స్థానిక మార్కెట్ యార్డ్ లోని ఐఎఫ్టియు కార్యాలయం వద్ద, ఏలూరు వన్ టౌన్ మార్కెట్ సెంటర్ లోనూ, హమాలీ కాలనీలో, చెంచుల కాలనీ సెంటర్ లో, మేదర్ల కాలనీ లో, ఆశ్రమం హాస్పిటల్ హైవే లో హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు.. ఈ సందర్భంగా హమాలీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ , ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ కార్మికులు కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే కాకుండా, పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మొత్తం సమాజాన్ని విముక్తి చేయడం కోసం పునరంకితం అవ్వాలని ప్రతిజ్ఞ చేశారు.. ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గం మేడే జరుపుకుంటున్న ఈ సందర్భంలో, పెట్టుబడిదారీ దేశాలలో 8 గంటల పని దినంతో పాటుగా కష్టపడి సాధించుకున్న హక్కులన్నీ దాడికి గురవుతున్నాయని అన్నారు. వేతనాలు, బోనస్, పింఛన్లు కోతకు గురవుతున్నాయని, పూర్తి పెన్షన్ పొందేందుకు రిటైర్మెంట్ వయసు పెంచుతున్నారని, కార్మిక సంఘాల హక్కులపై, మరీ ముఖ్యంగా సమ్మె చేసే హక్కుపైన దాడి జరుగుతోందన్నారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయని, ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శన మన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకోవడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు, హమాలీ వర్కర్లు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 02 మే 2024





## ప్రజల ఆస్తులు కొట్టేయడానికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్!



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజల ఆస్తులకు భద్రత లేదని తాడేపల్లిగూడెం కోటమ్మ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం పుల్లయ్య గూడెం ఎల్ అగ్రహారం కొండ్రుపోలులో జరిగిన ప్రచారంలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మేనిఫెస్టోలో సైతం పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో తెలుగుదేశం జనసేన సమిష్టిగా ఒక ప్రణాళిక రూపొందించామని చెప్పారు. నన్ను ఎదుర్కొనే దమ్ము లేక డమ్మీ అభ్యర్థులను, డమ్మీ గుర్తులను బ్యాలెట్ పేపర్ పై ఉంచేందుకు ప్రయత్నాలు చేసిన కొట్టు సత్యనారాయణ ఓటమి ఖాయమన్నారు. మీకంటే బోకులు రాష్ట్రంలో లేరని ఒకటి మమ్మల్ని అంటే 100 మేము అనడానికి నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పల్లెటూర్లను పంచాయితీ నిధులు దారి మళ్లించడం ద్వారా నాశనం చేసిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి దక్కుతుందని కూటమి ప్రభుత్వం రాగానే గ్రామ స్వరాజ్యం అంటే ఏంటో నిరూపిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వలవల బాబ్జి, ఈతకోట తాతాజీ, అడప ప్రసాద్, పరిమి రవికుమార్, వాడపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## దగదర్తి మండలములో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశము



శతఘ్ని న్యూస్: కావలి నియోజకవర్గం: జనసేన పార్టీ, కావలి నియోజకవర్గం, దగదర్తి మండలము, బాడుగులపాడులో మంగళవారం సాయంత్రం 6గఽ.లకు ఆత్మీయ సమావేశం వెంకట్ యాదవ్ అధ్యక్షతన, కావలి నియోజకవర్గ ఇంచార్జి అళహరి సుధాకర్ చీఫ్ గెస్ట్ గా పాల్గొనగా జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జి అళహరి సుధాకర్, దగదర్తి మండల అధ్యక్షుడు– వెంకట్ యాదవ్, అల్లూరు మండల అధ్యక్షుడు– సుధీర్, రఘువర్మ, అలా శ్రీనాథ్, తదితరులు మాట్లాడుతూ. టిడిపి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో నాయకులతో కాకుండా గ్రామస్థాయి నాయకుల ప్రవర్తన సరిగా లేదని, మా నాయకుడు పవన్ కళ్యాణ్ గారు తగ్గి కేవలము 21 మఠది ఎమ్మెల్యే , 2 ఎంపీ సిట్స్ తీసుకుంది కేవలం ప్రజల భవిష్యత్తు కోసం, రేపు టీడీపీ ప్రభుత్వం వస్తె మీరు మా జనసేన నాయకులు మీకు అండగా ఉంటారని తెలిపారు. మా నాయకుడి, మా యొక్క త్యాగమే ఈ రోజు ఇక్కడ టీడీపి అభ్యర్ధికి టికెట్ రావడానికి కారణమని కావున మా గౌరవము మాకు ఇవ్వాలని గట్టిగా నినదించారు. మా పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు మేము ఈ రోజు టీడీపీ అభ్యర్థులు ఎంపీ & ఎమ్మెల్యే సైకిల్ గుర్తుపై ఒట్టు వేసి గెలిపించ వలసినదిగా కోరారు. ఈ సందర్భంగా ఈ సభకు హాజరైన వీరమహిళలకు, జనసేన నాయకులుకు, జనసైనికులకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా సామాన్యుల భూ హక్కులు హరించబడతాయి



శతఘ్ని న్యూస్: అనంతపురం: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 31–10–2023 తారీఖున ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా సామాన్య ప్రజల భూ హక్కులు హరించబడతాయి అని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియా ముఖంగా మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ హక్కుల్ని హరించే విధంగా?ప్రత్యామ్నాయ వ్యవస్థను తెచ్చి? న్యాయ వ్యవస్థ గురించి కనీస అవగాహన లేని ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ ద్వారా భూ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది? భూ హక్కుల చట్టాలకు ఇది వ్యతిరేకం, దేశంలో ఏ ఇతర రాష్ట్రాల్లో ఇటువంటి తప్పుడు చట్టాలు తేలేదు. అవసరమైన రాష్ట్రాల్లో భూహక్కు చట్టాలకు సవరణ చేశారు, తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయండి అని న్యాయవాదులు ఉద్యమిస్తే వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం మరియు సాక్షాత్తు సీఎస్ జోహార్ రెడ్డి గారి లాంటి కుహనా మేధావులు అందరూ లాయర్లకు ఉపాధి దొరకదని సమ్మె చేస్తున్నారని న్యాయవాదుల పైన నెపం మోపుతూ ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు తీసుకెళ్లే క్రమం జరిగింది. కొంతమంది న్యాయవాదులు హైకోర్టుకు వెళ్లి ఈ చట్టం ద్వారా సామాన్య ప్రజల భూహక్కులను పరిరక్షించాలని, ఈ చట్టం ద్వారా భవిష్యత్తు కాలంలో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని కోర్టుకు విన్నవించగా, కోర్టు వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కౌంటర్ వెయ్యమంటే మేము కేవలం చట్టాన్ని మాత్రమే చేసాం! ఇంప్లిమెంట్ చేయట్లేదు!! అని వైయస్ ప్రభుత్వం కోర్టుకు విన్నవించుకుంది ప్రస్తుతం కేసు విచారణలో ఉంది. ఎన్.డి.ఏ కూటమి సభ్యులైన జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు, టిడిపి పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు మరియు బిజెపి నాయకులు ఈ చట్టం ద్వారా భవిష్యత్తులో కలిగే ఇబ్బందుల్ని ఎన్నికల ప్రచారంలో ప్రజలకు వివరిస్తుండగా? సాక్షాత్తు జగన్మోహన్ రెడ్డి గారు, సజ్జల రామకృష్ణారెడ్డి గారు ఇది కేంద్రానికి సంబంధించిన చట్టం రాష్ట్రానిది కాదు!! అని సిగ్గు లేకుండా!! పచ్చిఅబద్ధాలు చెబుతూ రాష్ట్ర ప్రజలని నమ్మించే క్రమం చూస్తుంటే, జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలవడానికి వీరు ఏ స్థాయికి అయినా దిగజారిపోతారని అర్థం అవుతా ఉంది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేయకపోతే భవిష్యత్తులో సామాన్య ప్రజల భూ హక్కులు పూర్తిగా హరించుకొని పోవడమే కాకుండా ప్రజల ఆస్తులు అన్యాక్రాంతాలకు గురై నానా ఇబ్బందులు పడతారు? కావున రాష్ట్ర ప్రజలారా జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులందరికీ ఓట్లు వేసి గెలిపించుకొని మీ భూ హక్కులు కాపాడుకోవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

## జగన్ పాలనకు చరమగీతం పాడనున్న కుటమి మ్యానిఫెస్టో




శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికీ భరోసా ఇచ్చి, సంక్షేమ, అభివృద్ధి పాలన అందించే విధంగా టీడీపీ, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో ఉందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో –కన్వీనర్, ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పెంటేల బాలాజి చెప్పారు. బుధవారం ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో కేవలం ఎన్నికల మ్యానిఫెస్టో మాత్రమే కాదు. రాష్ట్రంలోని అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు దర్పణంగా నిలిచిందని అభివర్ణించారు. అభివృద్ధినీ, సంక్షేమాన్నీ సమతుల్యం చేస్తూ.. రాష్ట్ర భవిష్యత్తుకు మేలు బాటలు వేసేందుకు రూపొందించిన దార్శనిక పత్రంలా ఉందని ప్రశంసించారు. అణగారిన వర్గాలకు ఆర్థికంగా అండగా నిలుస్తూ, వారి సామాజిక అభ్యున్నతికి భరోసానిచ్చేందుకు ఎంతో శ్రద్ధతో రూపొందించిన కార్యాచరణ ప్రణాళికకు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజానీకం జేజేలు పలుకుతుందన్నారు. వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు.. వైకాపా ఐదేళ్ల అరాచక పాలనలో విధ్వంసానికి గురైన వ్యవస్థల్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు, దెబ్బతిన్న వర్గాలకు భరోసానిచ్చేందుకు మ్యానిఫెస్టోలో విస్తృత కసరత్తు చేశారని వివరించారు. కుటమిలోని అన్ని పార్టీలు మ్యానిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళితే ఘన విజయం సుసాధ్యమౌతుందని వెల్లడించారు. బీసీలకు మ్యానిఫెస్టోలో పెద్దపీట వేశారని, మహిళా సాధికారతకు, వారి ఆర్థిక స్వావలంబనకు, యువత ఉపాధికి, అభ్యున్నతికి విశేష ప్రాధాన్యమిచ్చారని వివరించారు. ఉద్యోగులు, వ్యాపారులతో పాటు అన్ని వర్గాల మధ్య సమతూకం పాటిస్తూ, భవిష్యత్తుకు భరోసానిస్తూ, సముచిత అవకాశాలు కల్పిస్తామన్న నమ్మకం కలిగించారని వెల్లడించారు. జగన్ పాలనకు చరమగీతం పాడే కుటమి మ్యానిఫెస్టో ఈ ఒక్క మ్యానిఫెస్టోతోనే ఐదేళ్ల జగన్ పాలనకు చరమగీతం పాడవచ్చని తెలిపారు. జగన్ 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా యువతకు అనేక హామీలిచ్చి వారిని మభ్యపెట్టారని. అధికారంలోకి వచ్చాక వారికి తీరని ద్రోహం చేశారని మండి పడ్డారు. మెగా డీఎస్సీ వేస్తానని చెప్పి..ఐదేళ్లపాటు ఊరించి... ఎన్నికల కోడ్ అమల్లోకి రావడానికి నెల రోజుల ముందు కేవలం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారని గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ వల్ల ఆ ప్రక్రియా నిలిచిపోయిందన్నారు. కాని అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.3 వేల చొప్పున టీడీపీ, జనసేన మ్యానిఫెస్టోల నిరుద్యోగ భృతి, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ వంటి..యువతలో ఆనందోత్సాహాలను నింపే అనేక నిర్ణయాలను ప్రకటించారని, ఇందువల్ల యువతకు భరోసా కుటమితోనే అన్న విషయం సుస్పష్టమైందన్నారు. 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతోలక్షల ఎకరాల ప్రజల ఆస్తుల్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కూటమి అధికారంలోకి రాగానే ఆ యాక్టును రద్దు చేస్తామని ప్రకటించటం శుభసూచికమన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 02 మే 2024


## కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను తిరుపతి ప్రజలకు తెలియచేసిన డా. పసుపులేటి



శతఘ్ని న్యూస్: జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టో గురించి తిరుపతి ప్రజలకు మీడియా సమావేశంలో తెలియచేసిన జనసేన జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, బీజేపీ నాయకులు. కూటమి మేనిఫెస్టో హామీలు 1.మెగా డీఎస్సీపై తొలి సంతకం, 2.వృద్ధాప్య పెన్షన్ రూ.4000, 3.దివ్యాంగుల పెన్షన్ రూ.6000, 4.18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500, 5.ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచితం,6.యువతకు 20 లక్షల ఉద్యోగాలు, 7.రూ.3000 నిరుద్యోగ భృతి, 8.తల్లి వందనం ఏడాదికి ఒక్కో బిడ్డకి రూ.15000, 9.మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ, 10.ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి, 11.వలంటీర్లకు గౌరవ వేతనం నెలకు రూ.10,000, 12.ఉచిత ఇసుక, 13.అన్నా క్యాంటీన్లు, 14.భూ హక్కు చట్టం రద్దు, 15.ప్రతి ఇంటికి ఉచిత ట్యాప్ కనెక్షన్, 16.బీసీ రక్షణ చట్టం, 17.పూర్ టూ రిచ్ పథకం, 18.చేనేతకు 200 యూనిట్లు, మరమగ్గాలుంటే 500యూనిట్ల విద్యుత్ ఫ్రీ, 19.కరెంటు చార్జీలు పెంచం, 20.బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్, 21.పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం, 22. పేదలకు నాణ్యమైన ఇంటి నిర్మాణం, 23.పెళ్లి కానుక రూ.1,00,000/–, 24.విదేశీ విద్య పథకం, 25.పండుగ కానుకలు, మేనిఫెస్టోను తిరుపతి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, రాజేష్ యాదవ్, కార్యదర్శి ఆనంద్, యువనాయకుడు చందు జనసేన టీడీపీ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అన్నవరం గ్రామంలో వీరఘట్టం మండల జనసేన టీమ్ పర్యటన

శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, పాలకొండ నియోజకవర్గంకి సంబందించిన అన్నవరం గ్రామంలో వీరఘట్టం మండల జనసేన టీమ్ పర్యటన చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి జనసేన జానీ మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గంలో టీడీపీ, బీజేపీ కూటమి బలపరిచిన జనసేన యం యల్ ఏ అభ్యర్థి శ్రీ నిమ్మక జయకృష్ణ గారు పోటీ చేస్తున్న గుర్తు గాజు గ్లాస్ గుర్తుకి అత్యధిక ఓటు మెజారిటీతో మీ అన్నవరం గ్రామం ప్రజలు గాజు గ్లాస్ కి ఓటు వెయ్యాలి అని కోరుకుంటున్నాను, ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని, పాలకొండ నియోజకవర్గంని స్థానిక నాయుకులు & జగన్ నాశనం చేసేసారు కనుక ఈ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలి అంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలి. పాలకొండలో జయకృష్ణ గారు జనసేన పార్టీ గెలవాలి అని జనసేన జానీ అన్నారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం టౌన్ జనసేన అధ్యక్షులు సరిపల్లి అచ్యుత్, టౌన్ యంగ్ & డైనమిక్ లీడర్స్ కర్నెన సాయి, పవన్, నందివాడ పండు, ఉదయాన చరణ్, మేడిద సందీప్, అరసాడా హరి పాల్గొన్నారు.




## భైంసా పట్టణంలో ఘనంగా మేడే వేడుకలు

శతఘ్ని న్యూస్: భైంసా: మేడే సందర్భంగా భైంసా పట్టణంలోని ఐలమ్మ గద్దె వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి కార్మికులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుంకేట మహేష్ బాబు, జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు, దేవిదాస్ హస్ వంచిత్ బహుజన్ అగాడి జిల్లా నాయకులు వారు మాట్లాడుతూ.. మేడే కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టడం సరైంది కాదు. ఇది ప్రతి కార్మికుడి దృఢ సంకల్పం, ఎంతో మంది ప్రాణత్యాగాల నుంచి కేవలం వారి హక్కుల కోసమే ఉద్భవించింది. వస్తువుల తయారీకి మనుషుల స్థానంలో మెషీన్లు వచ్చాక కార్మికులకు పని సులువు అయ్యింది. ముఖ్యంగా మన చుట్టూ ఉండే కార్మికులంటే చాలా మందికి చిన్నచూపు వారే లేకపోతే ఇంతటి ప్రశాంతమైన జీవితం సిద్ధించేది కాదు. ఉపయోగించే ప్రతి వస్తువు వెనుక ఓ కార్మికుడి శ్రమ ఆధార పడి ఉంది. నిద్ర లేవక ముందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే సఫాయి కార్మికులు, ఆటో కార్మికులు, తదితర కార్మిక వర్గం మానవుడి సౌకర్యవంతమైన జీవితంలో సమాజ గతిని పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రామిక వర్గం. అయితే ఎన్నికల ముందు వారికి ఇచ్చే హామీలేవీ నెరవేరడం లేదు. హక్కులు కాపాడుకోవడం కోసం మళ్ళీ పోరాటం చేయవలసిన అవసరం వుంది. మే1న జరిగిన పోలీసుల కాల్పుల్లో ప్రాణాలు వదిలినవారి త్యాగం 'మేడే' కి పునాది వేసిందని గుర్తుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీను, రాజు, అక్రం, భూమేష్, భోజన్న, దేవన్న తదితరులు పాల్గొన్నారు.



## జగన్ మేనిఫెస్టోని ప్రజలు నమ్మట్లేదు : మండలి రాజేష్



శతఘ్ని న్యూస్: వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోని రాష్ట్రంలోని ప్రజలెవరు నమ్మట్లేదని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు మండలి రాజేష్ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో అవనిగడ్డ నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్, ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు వడ్రాణం మార్కండేయ బాబు లు పాల్గొన్నారు. అవనిగడ్డ రాజీవ్ చౌక్ లో మండలి రాజేష్ మాట్లాడుతూ 2019 ఎన్నికలలో జగన్మోహనరెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలో మద్యపాన నిషేధం చేస్తానని, ప్రతియేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, మరెన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. ఐదేళ్లలో ఒక్కసారి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకుండా జి.ఓ నంబర్ 117 తీసుకుని వచ్చి ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలో విలీనం చేసి డీఎస్సీ అభ్యర్థుల నోట్లో మట్టి కొట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జి.ఓ నంబర్ 117 ని రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ మొదటి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ మీదనే అని ప్రకటించడం కూడా జరిగిందని రాజేష్ అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధి కాంక్షించే వారు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి మండలి బుద్ధప్రసాద్, వల్లభనేని బాలశౌరి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## షాజహాన్ భాషాని ఆహ్వానించిన వెంకటేష్

శతఘ్ని న్యూస్: మదనపల్లి జగన్ కాలనీలో ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాషాని ఆహ్వానించిన రాష్ట్ర బీసీ అధ్యక్షుడు వెంకటేష్.. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత, జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్, మదనపల్లి జనసేన నాయకులు తులసి శ్రీనివాసులు, క్రిష్ణమూర్తి, కుప్పాల శంకర, కోటకొండ చంద్రశేఖర్, సిద్దు, అశోక్, ధరణి మరియు జనసేన, టిడిపి కార్యకర్తలు.

